క్లుప్తంగా

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి


అవగాహన కల్పిస్తున్న డిగ్రీ కళాశాల అధ్యాపకులు

సరుబుజ్జిలి: ఇంటర్మీడియట్ పూర్తి చేసినవారు శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (మెన్స్)లో చేరాలని లెక్చరర్లు సీహెచ్ రామ్మూర్తి, సుధాకర్, శ్రీనివాస్, చిరంజీవరావు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను సోమవారం సందర్శించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసించిన వారికి ఇంటర్న్‌షిప్‌తోపాటు, ఉద్యోగావకాశాలు సులువుగా లభిస్తాయన్నారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాబిల్లి భూషణరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పాస్ పుస్తకాల పంపిణీ


పాస్ పుస్తకాలను అందజేస్తున్న వీఆర్వో రమేష్‌కుమార్

బూర్జ: డొంకలపర్త సచివాలయం పరిధి డొంకలపర్త, తుడ్డలి గ్రామ పంచాయతీల్లోని రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను వీఆర్వో వి.రమేష్‌కుమార్ సోమవారం అందజేశారు. పాస్ పుస్తకంలో పేర్లు, ఫొటోలు, ఆధార్ నంబర్లు ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిచేసుకోవాలన్నారు. సచివాలయ సర్వేయర్ సి.హెచ్.రాంబాబు, రైతులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ శిబిరం ప్రారంభం


కుట్టు శిక్షణ శిబిరంలో పాల్గొన్న మహిళలు

పొందూరు: స్థానిక సత్యసాయి సేవా మందిరంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ శిబిరం (రెండో బ్యాచ్) ప్రారంభమైందని మందిరం కన్వీనర్ డి.రాధాకృష్ణ సోమవారం తెలిపారు. వారం రోజులపాటు ఉండే ఈ శిక్షణ శిబిరానికి మహిళలు హాజరుకావచ్చన్నారు. సత్యసాయి సేవా సమితి స్పిరిట్యువల్ ఇన్‌చార్జి బోయిన నరసింహమూర్తి, శ్రీకాకుళం జోనల్ ఇన్‌చార్జి పప్పల నాగేశ్వరరావు, జిల్లా సీఓడీ ఇన్‌చార్జి పెన్నం తరిణయ్యశెట్టి, 34 మంది మహిళలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి


మాట్లాడుతున్న ఎంపీపీ గోపి

జలుమూరు: గ్రామాల్లో సీసీ రోడ్లు, గడపగడపకు నిధులతో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎంపీపీ వాన గోపి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ దామోదరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల ఇంజినీరింగ్ సిబ్బందితో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు చేసిన పనులకు బిల్లులు చెల్లించాలన్నారు. మండల జేఈఈ శ్రీధర్, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, మండల సలహాదారుడు పైడి విఠల్‌రావు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు కనుసు సీతారాం, అల్లాడ పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం.శ్యామలరావు, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ అధ్యక్షుడిగా ఏవీ సురేష్


ఉత్తర్వులు అందుకుంటున్న ఏవీ సురేష్

హిరమండలం: స్థానిక పీఏసీఎస్‌కు (ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం) త్రిమెన్ కమిటీని మరో ఆరు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం సోమవారం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. అధ్యక్షుడిగా ఏవీ సురేష్, సభ్యులుగా అల్లు శంకర్, అంగూరు భాస్కరరావును నియమించింది. ఈ మేరకు త్రిమెన్ కమిటీ సభ్యులకు పీఏసీఎస్ సీఈఓ పి.రాజేష్ నియామక ఉత్తర్వులు అందించారు. పీఏసీఎస్ అభివృద్ధికి మరింత కృషిచేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఏవీ సురేష్‌తోపాటు ఇద్దరు సభ్యులకు ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అభినందనలు తెలిపారు.

నేడు వైద్య శిబిరం

పొందూరు: స్థానిక సత్యసాయి సేవా మందిరంలో ఈ నెల 6న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ మేరకు సేవా మందిరం కన్వీనర్ డి.రాధాకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 2 గంటల వరకు వైద్య శిబిరం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆసరా ఆనందం



ఈ ఫొటోలో ఉన్న ఈమె పేరు కొయ్యాన రాములమ్మ. లక్ష్మీనర్సుపేట గ్రామం. సాయి మహిళ స్వయం శక్తి సంఘంలో సభ్యురాలు. సంఘానికి ఇచ్చిన రుణ సహాయంతో నెయ్యి చెక్కీలు ఇంటి వద్దే తయారు చేస్తున్నారు. నెయ్యి చెక్కీలు లక్ష్మీనర్సుపేట. మండలంలోని ఇతర గ్రామాల్లో విక్రయిస్తున్నారు.

కొందరు నెయ్యి చెక్కీల కోసం ఇంటివద్దకే వచ్చి కొనుగోలు చేసుకునివెళ్తారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన వైఎస్సార్ ఆసరా పథకం ఎంతో మేలు చేసింది సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

- డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి
- మహిళల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ



ఎల్.ఎన్.పేట మండలంలో ఆసరా రుణమాఫీ వివరాలు	
మొత్తం గ్రామ పంచాయతీలు	22
మొత్తం గ్రామ సచివాలయాలు	12
మొత్తం డ్వాక్రా సంఘాలు	746
మొత్తం డ్వాక్రా సభ్యులు	8,802
ఆసరా రుణ అర్హత పొందిన సంఘాలు	595
ఆసరా లబ్ధి పొందిన సభ్యులు	6,292
నాలుగు విడతల్లో చేసిన రుణమాఫీ	రూ.17,04,85,488



ఈ ఫొటోలో ఉన్న ఈమే పేరు పి.లక్ష్మి. ఎల్.ఎన్.పేట మండల కేంద్రంలోని రోటరీనగర్ కాలనీ. ఈమె పెళ్లికి ముందే ఇంటివద్దే దుస్తులు కుట్టడం నేర్చుకున్నారు. పెళ్లి అయిన తర్వాత కుట్టు మిషన్ కొనుగోలు చేసుకోవాలని ఎన్నో సార్లు అనుకున్నారు. కానీ కొనుగోలు చేసుకోలేకపోయారు. జగనన్న ఇచ్చిన మొదటి విడత ఆసరా డబ్బులు రూ.6,500లకు మరికొంత మొత్తం కలిపి కుట్టు మిషన్‌తోపాటు అవసరమైన సామగ్రీ కొనుగోలు చేసుకున్నారు. కుట్టు మిషన్ ద్వారా వచ్చిన డబ్బులు కుటుంబానికి ఆర్థికంగా ఉపయోగపడుతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఎల్.ఎన్.పేట: గత ఎన్నికల ముందు వివిధ సందర్భాల్లో డ్వాక్రా సంఘాల మహిళలను ఆర్థికంగా ఆదుకుంటానని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం అక్కచెల్లెమ్మలను ఆదుకునేందుకు ఆసరా పథకాన్ని తీసుకువచ్చారు. అప్పటికే డ్వాక్రా మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను నాలుగు విడతల్లో మాఫీ చేశారు. ప్రస్తుతం నాలుగో విడతలో నిధులు మహిళల ఖాతాల్లో జమ అవుతున్నాయి. కొందరు మహిళలు వారికి ఇప్పటికే ఉన్న వడ్డీని అప్పులు తీర్చుకోగా.. మరి కొందరు మహిళలు జీవనోపాధులను పెంచుకునేందుకు వ్యాపారాలు చేస్తున్నారు.

ప్రగతి బాట

- నాడు భయం.. నేడు అభయం
- అలికాం–బత్తిలి రోడ్డుకు మహర్దశ


నేడు మునగవలస జంక్షన్ వద్ద రూపుదిద్దుకున్న ఏబీ రోడ్డు

ఆమదాలవలస రూరల్: మండల పరిధిలో కృష్ణాపురం జంక్షన్ నుంచి మునగవలస జంక్షన్ వరకు గల అలికాం–బత్తిలి (ఏబీ) రోడ్డు గతంలో గోతుల మయంగా ఉండేది. రాకపోకలకు వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. గత టీడీపీ పాలకులు ఈ రోడ్డును పట్టించుకోపోవడంతో అధ్వానంగా మారంది. వర్షం కురిస్తే గోతుల్లో నీరుచేరి చెరువుల్లా కనిపించేది. ఈ రోడ్డుపై రాకపోకలు సాగించాలంటే కుస్తీపాట్లు పడేవారు. అలాంటి ఈ రోడ్డుకు నేడు మహర్దశ పట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో ఈ రోడ్డు అభివృద్ధికి నోచుకుంది. రూ.2 కోట్ల వ్యయంతో అలికాం నుంచి సరుబుజ్జిలి జంక్షన్ వరకు సుమారు 10 కిలో మీటర్ల వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. నేడు ప్రయాణం సాఫీగా జరుగుతుందని వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


నాడు మునగవలస జంక్షన్ వద్ద ఏబీ రోడ్డు దుస్థితి

మోడల్ టెస్ట్ పేపర్ల పంపిణీ


మోడల్ టెస్ట్ పేపర్లు చూపిస్తున్న విద్యార్థులు

మెళియాపుట్టి: పబ్లిక్ పరీక్షలకు తక్కువ సమయం ఉన్నందున విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓలు దేవేంద్రరావు, పద్మనాభరావు అన్నారు. మండలంలోని కరజాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎల్.వి.చలం అందించిన మోడల్ టెస్ట్ పేపర్లను సోమవారం పంపిణీ చేశారు. అనంతరం తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు.

విద్యార్థులు ఇళ్ల వద్ద ఉండే సమయంలోనూ చదువుకు సమయం కేటాయించేలా బాధ్యత తీసుకోవాలన్నారు. టెస్ట్ పేపర్లలో ఉన్న సమాధానాలన్నీ ప్రతీ విద్యార్థి చదవాలన్నారు. హెచ్ఎం వెంకటరావు, ఎంపీటీసీ సభ్యుడు దాసరి రవికుమార్, పేరెంట్ కమిటీ చైర్మన్ రాజశేర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని బర్రిపేటలోనే ఉంచాలి

కొత్తూరు: మండలంలోని మెట్టూరు బిట్–1 ఆర్ ఆర్ కాలనీలో ఉన్న బర్రిపేట గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్వహించాలని స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ విమలకుమారికి వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు సోమవారం వినతిపత్రం అందజేశారు. మెట్టూరు బిట్–1లోనే బర్రిపేట నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం పునరావాసం కల్పించిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రం కూడా ఇక్కడే ప్రారంభించారని, ఆరు నెలల క్రితం ఎల్.ఎన్.పేట మండలంలోని శ్యామలాపురం ఆర్ ఆర్ కాలనీకి నిబంధనలకు విరుద్ధంగా మార్చడం జరిగిందన్నారు. శ్యామలాపురంలో బర్రిపేట నిర్వాసిత కుటుంబాలు లేవన్నారు. బర్రిపేటలో ఉన్న లబ్ధిదారులకు పౌష్టికాహారం అందడం లేదన్నారు. శ్యామలాపురంలో ఉన్న కేంద్రాన్ని తిరిగి బర్రిపేటలో ఏర్పాటు చేయాలని కోరారు.


సీడీపీఓకు వినతిపత్రం అందజేస్తున్న బూర్లె శ్రీనివాసరావు

సేంద్రియ పంటలతో మేలు


కొత్తూరు: ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలిస్తున్న తహసీల్దార్ ప్రసాదరావు


సారవకోట: సేంద్రియ ఉత్పత్తులను విక్రయిస్తున్న సిబ్బంది

సారవకోట: స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ప్రతీ సోమవారం సేంద్రియ పద్ధతుల్లో పండించిన ఆహార ఉత్పత్తులను విక్రయించనున్నట్లు నాలుగు మండలాల మాస్టర్ ట్రైనీ టి.రమణ తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే వాటిని తింటే ఆరోగ్యంగా ఉంటుందన్నారు. స్పందనకు వచ్చినవారికి అన్ని రకాల ఉత్పత్తులను విక్రయిస్తున్నామన్నారు. ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు వీలుగా ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం

కొత్తూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని తహసీల్దార్ ప్రసాదరావు సోమవారం ప్రారంభించారు. చిరుధాన్యాలను తహసీల్దార్ కొనుగోలు చేశారు. కొనుగోలు కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను పెంచాలని ప్రకృతి వ్యవసాయ కొత్తూరు సబ్ డివిజన్ మాస్టర్ ట్రైనీ ఎస్.సూర్యనారాయణను సూచించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారి శస్త్రచికిత్సకు ఆర్థికసాయం

నరసన్నపేట: మండలంలోని నర్సింగరాయుడుపేటకు చెందిన బొద్దాన పుష్పరాణి కుమార్తె త్రివేణి (మూడేళ్లు) శస్త్రచికిత్సకు స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాల విద్యార్థులు రూ.15 వేల సహాయాన్ని సోమవారం అందజేశారు. ఇటీవల త్రివేణి మేడపై నుంచి పడిపోవడంతో తలపై కణితి ఏర్పడి తీవ్ర అస్వస్థతకు గురైంది. వైద్యులు ఆపరేషన్ చేయాలని సూచించారు. పేద కుటుంబానికి చెందిన త్రివేణి తల్లిదండ్రులు ప్రసార మాధ్యమాల ద్వారా దాతల సహాయాన్ని కోరారు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థులు తమవంతు సాయం అందించారు.


త్రివేణి తల్లికి రూ.15 వేలు అందజేస్తున్న విద్యార్థిని

విద్యార్థులకు అభినందన

హిరమండలం: భౌతికశాస్త్రం ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి టాలెంట్ టెస్టు నిర్వహించారు. స్థానిక పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బి.ఉదయ్ కిరణ్ ప్రథమ, బి.మణి ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరు జిల్లా స్థాయికి ఎంపికైనట్టు హెచ్ఎం కేశవరావు తెలిపారు. విద్యార్థులను హెచ్ఎం, పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు కాంతిరాజు, అరుణ పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత


పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సుమలత

జలుమూరు: కరకవలసకు చెందిన పెద్దమ్మడు విశాఖలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. గ్రామ వలంటీర్ ఎండ సుమలత సోమవారం ఆస్పత్రికి వెళ్లి ఆమెకు వృద్ధాప్య పింఛన్ అందించారు.

సీఐఎస్ఎఫ్‌కు యువతి ఎంపిక


తులసి

సారవకోట: మండలంలోని సత్రాం గ్రామానికి చెందిన ధర్మాన తులసి సీఐఎస్ఎఫ్ (సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్)కు ఎంపికైంది. గత నెలలో ఫలితాలు విడుదలయ్యాయి. ఈ నెల 24న బిలాయిలో రిపోర్టింగ్ చేయాలని ఉన్నతాధికారుల నుంచి కాల్ లెటర్ వచ్చినట్లు తులసి సోమవారం తెలిపారు. సీఐఎస్ఎఫ్‌కు మండలం నుంచి ఈమె మొదటి వ్యక్తిగా ఎంపికైంది. తులసిని తల్లిదండ్రులు ధర్మాన బంగారి, శాంతమ్మ, గ్రామస్తులు అభినందించారు.

రెండు తాగునీటి బోర్లు ఏర్పాటు

బూర్జ: ఓ.వీ.పేట గ్రామంలో రెండు తాగునీటి బోర్లు తవ్వించినట్లు వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు సోమవారం తెలిపారు. జెడ్పీ నుంచి రూ.2 లక్షలు విడుదలయ్యాయన్నారు. రానున్న వేసవిలో నీటి ఎద్దడి నివారణకు బోర్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గ్రామ సర్పంచ్ మెట్ట అమ్మాజమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

8 మద్యం సీసాలు స్వాధీనం

కొత్తూరు: మండలంలోని నివగాం కూడలి వద్ద స్థానిక ఎస్ఐ ఎం.ఎ.అహమ్మద్ సోమవారం వాహన తనిఖీలు నిర్వహించారు. నివగాం గ్రామానికి చెందిన నల్లాన హరిశ్చంద్రుడు వద్ద అక్రమంగా ఉన్న 8 మద్యం సీసాలను పట్టుకున్నారు. మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు.

ఇంటి పన్ను వసూలు చేయాలి

నరసన్నపేట: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటి పన్ను ఆన్‌లైన్లో (ఫోన్ పే, స్వైపింగ్ మిషన్ ద్వారా) వసూలు చేయాలని గ్రామ వలంటీర్లకు నరసన్నపేట పంచాయతీ ఈఓ సవర చిన్నారావు సూచించారు. పంచాయతీ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. మేజరు పంచాయతీ పరిధిలో 7640 ఇళ్లు ఉన్నాయని, వీటిన్నింటికీ పన్నులు వసూలు చేయాలన్నారు. ప్రభుత్వం సూచించిన నూతన పద్ధతులను వివరించారు.

ఇళ్ల స్థలాలపై పూర్తి హక్కు


పాతపట్నంలోని సచివాలయం–2లో రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన మహిళలు

పాతపట్నం: జగనన్న కాలనీ ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు వేగవంతం చేసి, అబ్ధిదారులకు పూర్తి హక్కులు కల్పించాలని ఎంపీడీఓ కె.వెంకన్నబాబు అన్నారు. మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లోనూ పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు సమన్వయంతో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లను చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక్కో సచివాలయం నుంచి రోజుకు 10 నుంచి 15 వరకు రిజిస్ట్రేషన్లు పూర్తికావాలన్నారు. గడువులోగా ఈ ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. పాతపట్నంలోని గ్రామ సచివాలయం–2లో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ కోసం అధిక సంఖ్యలో లబ్ధిదారులు వచ్చారు.

బాధ్యతల స్వీకరణ


సారవకోట: తహసీల్దార్ భాగ్యవతిని అభినందిస్తున్న సిబ్బంది


నరసన్నపేట: తహసీల్దార్ కనకారావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వీఆర్వోలు, సిబ్బంది

సారవకోట: స్థానిక తహసీల్దార్‌గా భాగ్యవతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రానున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జరిగిన బదిలీల్లో ఇక్కడి తహసీల్దార్ హనుమంతరావును విజయనగరం జిల్లాకు బదిలీ చేశారు. విశాఖపట్నం నుంచి భాగ్యవతి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈమెకు డిప్యూటీ తహసీల్దార్ మధుబాబు, సీఎస్ డీటీ గణేష్, వీఆర్వోలు, ఇతర సిబ్బంది అభినందించారు.

తహసీల్దార్‌గా నాగమ్మ



జలుమూరు: స్థానిక తహసీల్దార్‌గా సీహెచ్ నాగమ్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అల్లూరు సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలం నుంచి ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన సత్యం విజయనగరం జిల్లా గరివిడి మండలానికి బదిలీపై వెళ్లారు. నూతన తహసీల్దార్ నాగమ్మ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

తహసీల్దార్‌గా పాల్ కిరణ్



పొందూరు: స్థానిక తహసీల్దార్‌గా ఎం.పాల్‌కిరణ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన విశాఖ జిల్లా కలెక్టరేట్ నుంచి పొందూరు మండలానికి బదిలీపై వచ్చారు.

విధుల్లోకి చేరిన తహసీల్దార్



ఎల్.ఎన్.పేట: స్థానిక తహసీల్దార్‌గా ఎస్.రాణి అమ్మాజీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ ఆర్.అప్పలరాజు బదిలీపై విశాఖ జిల్లా యలమంచి వెళ్లారు. ఈయన స్థానంలోకి యలమంచిలి నుంచి రాణీ అమ్మాజీ వచ్చారు. ఈమెకు కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

విజయమే లక్ష్యంగా పనిచేయాలి


మాట్లాడుతున్న వరుదు వంశీకృష్ణ

సారవకోట: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జిలతో సోమవారం సమావేశం నిర్వహించారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాలను పూర్తి స్థాయిలో పరిశీలించాలన్నారు. సర్పంచ్‌లు బాడాన కృష్ణారావు, శంకరరావు, డీఎల్‌డీఏ చైర్మన్ నక్క తులసీదాస్, యాళ్ల శ్యామసుందరరావు, పల్లి కృష్ణారావు, వెలమల సింహాచలం, రావాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌ల అందజేత

జలుమూరు: రావిపాడు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఎంఈఓ బి.మాధవరావు సోమవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. నాడు–నేడుతో ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు కన్నయ్య, సీఆర్పీ రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంఈఓ మాధరావు